# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

## సమగ్ర శిక్షా

| | |
|---|---|
| నుండి | కు |
| శ్రీ.బి.శ్రీనివాసరావు, ఐ.ఎ.ఎస్ | **సంచాలకులు** |
| రాష్ట్ర పధక సంచాలకు | విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు |
| సమగ్ర శిక్షా, ఆంధ్ర ప్రదేశ్ | వయోవృద్ధుల సంక్షేమ శాఖ |
| అమరావతి | ఆంధ్ర ప్రదేశ్ |
| | అమరావతి |

Lr. Rc.No.SS-23021/24/2024-IED KGBV-SSA, dt: 18/11/2024

సర్ ,

| | |
|---|---|
| విషయం:- | సమగ్ర శిక్షా-ఆంధ్ర ప్రదేశ్, అమరావతి-సహిత విద్యా విభాగం: సమగ్ర శిక్షా లో దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థుల అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలు గూర్చి తెలియజేయుట కొరకు. |
| సూచన:- | సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి నుండి అందిన లెటర్ అనుసరించి |

**సంచాలకులు**, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా తమరి నుండి వచ్చిన లెటర్ ఆధారంగా, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికి ఈ క్రింది కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

- దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి మండలంలో వైద్య శిబిరాలు నిర్వహించి దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులలో చలన పరమైన నైపుణ్యాలను మెరుగు పరచడం
- ప్రభుత్వ పాటశాలలో విద్యను అభ్యసిస్తున్న మేధో వైకల్యం, వినికిడి లోపము, పూర్తి అంధత్వం మరియు ఆటిజమ్ దివ్యాంగ బాల బాలికల హాజరు శాతాన్ని పెంపొందిచడానికి నియమాలను అనుసరించి వారికి నెలకు 300 రూపాయల రవాణా భత్యంను నేరుగా దివ్యాంగ బాలబాలికల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో గరిష్టంగా 10 నెలలు జమ చేయబడతాయి.
- ప్రభుత్వ పాటశాలలో విద్యను అభ్యసిస్తున్న మస్తిష్క పక్షవాతము (CP), బహుళ వైకల్యం (MD) మరియు బదిర-అందత్వము గల దివ్యాంగులను పాఠశాలకు తీసుకువచ్చే సహాయకులను ప్రోత్సహిస్తూ నియమాలను అనుసరించి వారికి నెలకు 300 రూపాయల సహాయకుల భత్యం" ను (ఎస్కార్ట్ అలవెన్స్) నేరుగా దివ్యాంగ బాలబాలికల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో గరిష్టంగా 10 నెలలు జమ చేయబడతాయి.

Scanned with OKEN Scanner

- దివ్యాంగ బాలికలు హాజరు శాతాన్ని పెంపొందిస్తూ వారు క్రమం తప్పక పాఠశాలలకు హాజరయ్యే విధంగా చేయడానికి నియమాలను అనుసరించి ప్రతి నెలా 200/- రూపాయలను చొప్పున గరిష్టంగా పది నెలల పాటు రూ రెండు వేల రూపాయలను ప్రత్యేక అవసరాలుగల దివ్యాంగ బాలికలకు భత్యంగా అందిస్తోంది.
- ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలలో చలనశీలత నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఫిజియోథెరపిస్ట్ లు ద్వార ప్రతి భవితా కేంద్రలో ఫిజియోథెరపీ సేవలను నిర్వహించడం
- తీవ్ర అతి తీవ్ర మేధోవైకల్యం కలిగి పాఠశాలలకు వెళ్లలేని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మరియు కండరాల కదలికలు సమన్వయం లేనటువంటి పిల్లలకు ఐ.యి.ఆర్.పి ద్వారా చేత ఇంటి వద్దనే విద్యను అందిస్తున్నారు
- జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం క్రీడలు మరియు ఆటలను నిర్వహించడం
- ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలలో ట్యాబ్‌ల ద్వారా వారిలో డిజిటల్ నైపుణ్యాలను మెరుగుపరచడం
- పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల నమోదును మెరుగుపరచడం కోసం రాష్ట్రంలోని ప్రతి ఆవాసప్రాంతంలో ఉన్న ప్రతి ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు కొరకు ప్రతి సంవత్సరం విద్యాసంవత్సరం ప్రారంభంలో మే, జూన్ మాసాలలో ప్రత్యేకంగా సర్వే నిర్వహిస్తుంది
- ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలలో చలనశీలత నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం
- దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులలో అభ్యాసన ఫలితాలు సాధించడానికి ఉచితంగా బోధనోపకరణాలు అందించడం
- ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలలో నేర్చుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి పాఠశాల సంసిద్ధత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.
- ప్రతి భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంరక్షణ కోసం ఒక ఆయా నియమించడం జరిగింది.
- భవిత కేంద్రం కు హాజరయ్యే ప్రతి విద్యార్థికి ప్రత్యేక విద్య అందించే ఉద్దేశంతో ఐ.యి.ఆర్.పి లకు అన్ని వైకల్యాలపై శిక్షణ ఇవ్వడం ఇవ్వడం జరుగుతుంది
- చిన్నచిన్న లోపాలు గల దివ్యాంగులకు సమగ్ర శిక్షా వారు తేలికపాటి శస్త్రచికిత్సలను (గ్రహణ మొర్రి మరియు గ్రహణ శూల) ఉచితంగా నిర్వహించి లోపాలను సరిచేస్తారు
- యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిక్షనరీలు, బ్యాగులు, షూలు, బెల్టులు, సాక్స్ మొదలైనవి అందించడం

For రాష్ట్ర పథక సంచాలకు

సమగ్ర శిక్షా, ఆంధ్ర ప్రదేశ్

14/11/24

Scanned with OKEN Scanner